RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 259 మంగళవారం జూలై 15 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# నరకానికి నకళ్లు

## అస్తవ్యస్తంగా రహదారులు




### చేగుంట రోడ్ల దుస్థితి

1, మండల పరిధిలోని భీమ్రావుపల్లి, చిత్తోజు పల్లి మీదగా ధర్మారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి,
2, కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్నశివనూర్, పెద్దశనూర్ గోపాల్పూర్, చందాయి పేట్, రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది,
3, మక్క రాజుపేట నుండి గొల్లపల్లి వరకు, మట్టి రోడ్డు ఉంది, దీనిని దాంబర్ రోడ్డు వేయవలసిన అవసరం ఉంది, కన్యారం గ్రామం నుండి, రుక్మాపూర్ వరకు మట్టి రోడ్డు ఉంది దీనిని బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది,

**-కంకర తేలి,గుంతలమయమైన రోడ్లు**
**-ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం**
**-అవస్థలు పడుతున్న వాహనదారులు**
**-దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నప్రజలు.**
**-ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోనికి వైనం,**
**-ప్రకటనలకే పరిమితమైన పాలకుల హామీలు**
**పట్టించుకోని అధికారులు**

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లాచేగుంట జులై14: చేగుంట మండలంలో 29 గ్రామపంచాయతీలు 58,865 జనాభా ఉంది, ఈ మండలానికి ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి కలదు, మండలంలో రోడ్డు భవనాల, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని, ప్రధాన రహదారులతో, పాటు అంతర్గత రోడ్ పరిస్థితి చాలా దారుణంగా తయారైంది, మండలంలో చాలా గ్రామాలలో,చాలాచోట్ల రహదారుల వెంబడి కంకర తేలి,గుంతలుగా, మాయంగా మారాయి, రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరి దారుణంగా ఉంటుందని చెప్పాలి, గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులతో వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు, పలు గ్రామాల్లో కొన్ని ఏళ్లుగా రోడ్లు పనులు చేపట్టక పోగా, అవి అసంపూర్తిగా నిలిచిపోయాయి, దీంతో గుంతల మయమైన కంకర తేలిన రోడ్లలో, వాహనదారులు,ధూళితో అవస్థలు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది, మండలంలో చాలా గ్రామాల్లో అధ్వాన రోడ్ల వల్ల వాహనదారులు తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు, కొన్ని గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది, రాత్రి సమయంలో గుంతల పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చాలా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు, ఎన్నికల సమయంలో రోడ్లను బాగు చేసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రగల్బాలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతల మాటలకే పరిమితం అవుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ప్రగతికి సోపాలైన గ్రామ రోడ్లను అభివృద్ధి చేయడంలో, అధికార యంత్రం, తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుందని, గ్రామస్తులు మండిపడుతున్నారు, ఇప్పటికైనా పాలకులు,అధికారులు,ప్రత్యేక చొరవ చూపి రోడ్లను బాగు చేయాలని, మరమ్మత్తులు, పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్నాం

చేగుంట మండలం పరిధిలోని కర్ణంపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్న శివనూర్, పెద్ద శివనూర్, చందాయ్ పేట్ వరకు రోడ్డు ప్రయాణం భయంకరంగా ఉంటుందని, రోడ్డు మొత్తం గుంతలుగా మారి, కంకర తేలి, అస్తవ్యస్తంగా మారింది, పెద్ద శీను నుండి చందాయి పేట్,వెళ్లే రహదారి వెంట కేజీ విల్ తో ట్రాక్టర్స్ పోవడం వల్ల అస్తవ్యస్తంగా మారింది, చిన్నపాటి వర్షం పడితే రాత్రి వేళలో ఈ దారిలో ప్రయాణించడం అంటే సాహసం చేయడమే అని చెప్పాలి, ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన నేతలు, పదేళ్లుగా రోడ్డు బాగు చేసే పరిస్థితి లేదు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు,బాసారాజు వ్యవసాయదారుడు



బాసారాజు, వ్యవసాయదారుడు

RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 492 మంగళవారం 15 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## 'మహమ్మారి' హెచ్చరిక

### అప్రమత్తంగా ఉండాలని అమ్మవారి ఆదేశం!

**సమృద్ధి వర్షాల శుభవార్తతో పాటు అగ్ని ప్రమాదాల ఆందోళన**

**మహంకాళి బోనాలు... రంగం భవిష్యవాణిలో స్వర్ణలత హెచ్చరిక**

**'నన్ను లెక్కచేయట్లేదు, రక్తం చూపిస్తా!'...అమ్మవారి ఆవేదన**


**'అమ్మవారి కోరికలు తీరుస్తాం' మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ**

2



## ముగ్గురు గవర్నర్ల నియామకం..

**గోవా గవర్నర్‌గా.. మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు**



2

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి నూతన గవర్నర్‌ల ను నియమించారు. గోవా, హర్యానా రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ కు కొత్త గవర్నర్‌లు నియమితులయ్యారు.



## బీజేపీలో? ముసలం

### బీసీ సీఎం హామీ...రాజాసింగ్ రాజీనామాతో రచ్చ!

అధికారం కోసం సిద్ధాంతం పక్కకు...

బీసీ నాయకత్వంపై పరోక్ష ప్రభావమా?

'అరువు తెచ్చుకున్న' నాయకులతో అంతర్గత కుమ్ములాటలు

బీసీ సీఎం హామీ.. మోదీ స్వయంగా ప్రకటించిన వ్యూహాత్మక అస్త్రం

**బీజేపీ అంటేనే క్రమశిక్షణ, సిద్ధాంతాలకు కట్టుబడే పార్టీగా పేరు. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అధికారం చేజిక్కించుకోవాలనే తపనతో బీజేపీ ఇతర పార్టీల కీలక నాయకులను చేర్చుకోవడం మొదలుపెట్టింది. దీంతో పార్టీ సిద్ధాంతం పక్కకుపోయి, "పాత-కొత్తల" కలయిక అనేక రాష్ట్రాల్లో అంతర్గత సమస్యలకు దారితీస్తోంది. తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, ఇటీవల రాజాసింగ్, కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు ఈ అంతర్గత విభేదాలకు అద్దం పడుతున్నాయి.**

హైదరాబాద్, జూలై 14, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, బీజేపీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రకటన చేయడంతో ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా, బీజేపీ నేత కె. లక్ష్మణ్ ఈ హామీని పునరుద్ఘాటిస్తూ, ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను గుర్తుచేశారు. తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ ఓటర్లను ఆకర్షించి, వారిని ఏకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో బీజేపీ ఈ వ్యూహాత్మక హామీని ఇచ్చింది. అయితే, ఇది కేవలం ఎన్నికల హామీ మాత్రమేనా లేక నిజమైన నిబద్ధతా అనేది మాత్రం ప్రశ్నార్థకమే.

**రాజాసింగ్ రాజీనామా:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపగా

మిగతా 2లో



## మరో భారీ బస్ టెర్మినల్

**ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం!**

**ఆరాంఘర్‌లో కొత్త టెర్మినల్ ప్రతిపాదనలు**

**భూకేటాయింపుపై ఆరు నెలలుగా పెండింగ్**

హైదరాబాద్, జూలై 14, 2025: హైదరాబాద్ నగరంలో రాష్ట్ర, అంతర్రాష్ట్ర బస్సుల రద్దీని తగ్గించేందుకు మరో భారీ బస్ టెర్మినల్ అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే అంతర్రాష్ట్ర బస్సుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సులు నగరంలో ట్రాఫిక్‌జామ్ సమస్యల కారణంగా ఎంజీబీఎస్‌కు (మహాత్మా గాంధీ బస్ స్టేషన్)ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ఆధునిక బస్ టెర్మినల్ ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళిక రూపొందించారు.

**ఆరాంఘర్‌లో 7.22 ఎకరాల స్థలం గుర్తింపు:** భూకేటాయింపుపై జాప్యం ఆర్టీసీ అధికారులు జాతీయ

మిగతా 2లో

## ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా

**మనిలాండరింగ్ కేసులో ఈడీ ముందు హాజరు**



2

ప్రముఖ వ్యాపార వేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. ఉదయం భార్య ప్రియాంకా గాంధీతో కలిసి ఈడీ కార్యాలయానికి వెళ్లారు.

## రేవంత్ పచ్చి మోసకారి..

**సీఎం రేవంత్ అబద్ధాలకోరు..**


**రేషన్‌కార్డులపై చర్చకు సిద్ధమా?**

**చర్చకు రమ్మంటే ఢిల్లీకి పారిపోయిన నీకు చాలెంజ్‌లు అవసరమా?**

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఫైర్**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి మోసకారి, అబద్ధాల కోరు అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తుంగతుర్తి సభలో పాత అబద్ధాలనే వల్లెవేశారని ఆరోపించారు. 'ఎన్నికలప్పుడు ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలిస్తామన్నారు. ఏడాదిన్నర గడిపారు.





## రేషన్‌కార్డు... ఆత్మగౌరవ పతాకం

**పేదల ఆకలికి అమృతం**

**వ్యవసాయం దండగ కాదు, ఇది పండగ**

**ఆగస్టు 15న రుణ విముక్తి**

**గోదావరి జలాలు తుంగతుర్తికి ప్రాణధార**

**కాళేశ్వరం...కూలేశ్వరం**

**లక్ష కోట్ల దోపిడీపై ఆగ్రహం**

**గత దొరల పాలనపై ధ్వజం!**

**మహిళా ప్రగతి రథానికి కొత్త చక్రాలు**

**సీఎం రేవంత్ రెడ్డి**

**సూర్యాపేట జూలై 14** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వేదికగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటల తూటాలు పేల్చారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పేదల ఆశలను నింపి, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, ఆపై బహిరంగ సభలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగం ఆద్యంతం హామీలతో, విమర్శల అగ్నిపర్వతంతో నిండి, ప్రజల మనసులను తాకింది.

"రేషన్‌కార్డు పేదవాడి ఆత్మగౌరవం, పేదవాడి ఆకలి తీర్చే ఆయుధం, అది అతని గుర్తింపు" అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా ప్రకటించారు. నల్గొండ చరిత్రే తెలంగాణ చరిత్ర అని బలంగా నొక్కి చెప్పారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలకు పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచనే రాలేదని నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం 3.10 కోట్ల మందికి



## వీలవుతుందా...?

**జల వివాదాలపై చర్చకు సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు**

2

**16న వీలవుతుందో లేదో చెప్పండి: కేంద్ర జలశక్తి**

*తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఇరు ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశానికి ఆహ్వానం పంపింది. ఈనెల 16న మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఢిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందో? లేదో తెలపాలని సీఎంలను కోరింది.*

## ముగ్గురు నూతన గవర్నర్‌ల నియామకం..

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి నూతన గవర్నర్‌ల ను నియమించారు. గోవా, హర్యానా రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ కు కొత్త గవర్నర్‌లు నియమితులయ్యారు. కేంద్ర మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. అదేవిధంగా హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషింకుమార్ ఘోష్‌ను నియమించారు. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్‌కు కవీందర్ గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్రపతి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## ఈడీ ముందు హాజరు

ఢిల్లీ: ప్రముఖ వ్యాపార వేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం భార్య ప్రియాంకా గాంధీతో కలిసి ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. కాగా, యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రా వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈడీ సమన్లు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్ 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, ప్రోటోకాల్ ప్రకారం కొవిడ్ టెస్ట్ చేయించుకున్నానని చెప్పి గైర్హాజరు అయ్యారు. దీంతో ఆయనకు ఈడీ మరోసారి సమన్లు పంపింది. జూన్ 17న తమ ముందు హాజరు కావాలని రాబర్ట్ వాద్రాను ఈడీ కోరింది. అయితే, అప్పుడు కూడా ఈడీ సమన్లను రాబర్ట్ వాద్రా దాటవేశారు. ఇప్పుడు తాజాగా విచారణకు హాజరయ్యారు. మరోవైపు హర్యానాలో 2008 భూ ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈడీ పలుమార్లు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## వీలవుతుందా...?

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఇరు ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశానికి ఆహ్వానం పంపింది. ఈనెల 16న మధ్యాహ్నం రెండున్నర గంటలకు దిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందో? లేదో తెలపాలని సీఎంలను కోరింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు, ఎల్లుండి దిల్లీలో పర్యటించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16,17 తేదీల్లో దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. ఇద్దరు సీఎంలు 16వ తేదీన దిల్లీలోనే ఉండనున్న నేపథ్యంలో సమావేశానికి రావడానికి వీలయ్యేదీ, లేనిదీ తెలియజేయాలని కేంద్ర జలశక్తి శాఖ సమాచారం పంపింది. చర్చించాల్సిన అంశాల అజెండా వివరాలను ముందుగానే తమకు అందించాలని సూచించింది.

## రేవంత్ పచ్చి మోసకారి..

హైదరాబాద్, జూలై 14 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి మోసకారి, అబద్ధాల కోరు అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తుంగతుర్తి సభలో పాత అబద్ధాలనే వల్లెవేశారని ఆరోపించారు. 'ఎన్నికలప్పుడు ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలిస్తామన్నారు. ఏడాదిన్నర గడిపారు. ఇప్పుడేమో రాబోయే రెండున్నరేండ్లలో లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ మాట మార్చారు. ఇది నిరుద్యోగులను మోసం చేయడం కాదా? మీరిచ్చినట్టు చెప్పుకుంటున్న 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది.. పరీక్షలు పెట్టింది.. ఎంపిక పూర్తి చేసింది మేము. మీరొచ్చి కేవలం నియామక పత్రాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు చెప్పుకోవడం అబద్ధాలకోరుతనం కాదా?' అని ప్రశ్నించారు. నెహ్రూ కట్టిన ప్రాజెక్ట్‌లే బీళ్లు తడిపితే.. మరి కాంగ్రెస్ హయాంలో ఎస్సారెస్పీ నుంచి తుంగతుర్తి చివరి ఆయకట్టుకు నీళ్లెందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు లక్షల కొత్తరేషన్‌కార్డులు ఇచ్చిందని, దీనిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. రైతులకు బాకీపడ్డ రైతుభరోసా మొత్తం డబ్బులు ఇచ్చి మాట్లాడాలని చురకలేశారు. 'మీ పాలనలో వ్యవసాయం పండుగే అయితే, 18 నెలల్లో 700 రైతులెందుకు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు చర్చకు రమ్మంటే ఢిల్లీకి పారిపోయిన నీకు చాలెంజ్‌లు అవసరమా.. రేవంత్‌రెడ్డీ? అని ఎద్దేవా చేశారు. రేవంత్ ఊకదంపుడు ఉపన్యాసాలకు కాలం చెల్లిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే చరమగీతం పాడతారని సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ఫీజుల వివరాలు బహిర్గతపర్చాలి:

**హైదరాబాద్, జూలై 14 :**

దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు ఫీజు, ట్కస్టైఫండ్ వివరాలను బహిర్గతపర్చాలని జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) సోమవారం నోటీసులు జారీచేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.మెడికల్ కాలేజీలు ఫీజు, ట్కస్టైపెండ్‌కు సంబంధించి పూర్తి వివరాలను గూగుల్ ఫామ్స్ ద్వారా ఏడు రోజుల్లోగా పంపాలని కోరింది. ఫీజు, ఇంటర్న్‌లకు ఇచ్చే ట్కస్టైఫండ్ వివరాలను తమ అఫిషియల్ వెబ్‌సైట్‌లలో పొందుపర్చాలని మెడికల్ కాలేజీలను జాతీయ వైద్య మండలి ఆదేశించింది.

## 'మహమ్మారి' హెచ్చరిక

సికింద్రాబాద్, జూలై 14: ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో కీలకమైన రంగం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణిని వినిపిస్తూ, ప్రజలను భవిష్యత్తులో రాబోయే ఓ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తీవ్రంగా హెచ్చరించారు. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.స్వర్ణలత భవిష్యవాణి కేవలం హెచ్చరికలకే పరిమితం కాలేదు. అమ్మవారి సందేశంగా ఆమె పలు అంశాలను వెల్లడించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని శుభవార్త చెప్పినప్పటికీ, కొన్ని కఠినమైన హెచ్చరికలు కూడా చేశారు: "ప్రతి ఏడాది బోనాల పండుగ సందర్భంగా ఏదో ఒక ఆటంకం కలిగిస్తూనే ఉన్నారు. నన్ను లెక్క చేయట్లేదు. ప్రతి ఏడాది నా కోరికలు చెప్తూనే ఉన్నాను." అంటూ అమ్మవారు తన పట్ల చూపిస్తున్న నిరాదరణపై ఆవేదన వ్యక్తం చేసినట్లు స్వర్ణలత తెలిపారు.
తీవ్ర హెచ్చరిక: "ప్రజల ప్రాణాలకు హాని కలిగించను, కానీ రక్తం మాత్రం చూపిస్తాను" అని అమ్మవారు హెచ్చరించినట్లు పేర్కొన్నారు.

**తల్లిదండ్రులకు సూచన:** తల్లిదండ్రులు తమ పిల్లలను సరిగా పట్టించుకోవడం లేదని, వారిపై మరింత శ్రద్ధ పెట్టాలని అమ్మవారు ఆకాంక్షించినట్లు చెప్పారు.

**పూజా విధానాలు:** తనను మొక్కే వాళ్ళు ఉండాలని, నిందలు వేసే వాళ్ళు ఉండకూడదని తెలిపారు. పూజలను సక్రమంగా జరిపించాలని భక్తులకు సూచించారు.

**ప్రత్యేక ప్రసాదం:** ఐదు వారాల పాటు పప్పు బెల్లం, పసుపు కుంకుమలతో సాక పోయాలని భక్తులకు ఆదేశించారు.

**భక్తి పారవశ్యంలో సికింద్రాబాద్: అంబరాన్నంటిన సందడి**

బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయ పరిసరాలు పండగ వాతావరణంతో కిటకిటలాడాయి. పోతరాజుల ఉత్సాహభరిత విన్యాసాలు, రంగురంగుల బోనాలతో ఊరేగింపుగా వచ్చిన మహిళలు పండుగకు సరికొత్త శోభను తీసుకొచ్చారు. దివ్యమంగళ స్వరూపిణిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**అన్ని వైపులా భద్రత: ప్రభుత్వ ఏర్పాట్లు**

లక్షలాదిగా తరలివచ్చిన భక్తుల భద్రత కోసం అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. 2500 మందికి పైగా పోలీసులను రంగంలోకి దించారు. సికింద్రాబాద్‌లోని సీసీటీవీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి భద్రత, ట్రాఫిక్ రద్దీని నిరంతరం పర్యవేక్షించారు. శనివారం అర్ధరాత్రి నుంచే మహంకాళి ఆలయాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకొని కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలను ఆలయ కమిటీ నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థలవారు అందించారు. మహంకాళి పోలీస్ స్టేషన్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఫలహారం, తొట్టెల బండ్ల ఊరేగింపులతో ఆదివారం నుంచి మంగళవారం ఉదయం వరకు భక్తుల తాకిడి భారీగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ: 'అమ్మవారి కోరికలు తీరుస్తాం'**

రంగం కార్యక్రమం పూర్తయిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి జరగాల్సిన అన్ని పూజలను ప్రభుత్వం పక్షాన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది బోనాల జాతర విజయవంతంగా జరిగిందని, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆషాఢ మాస బోనాలు దేశవ్యాప్తంగా మహంకాళి అమ్మవారికి ఎంతో పేరు తీసుకొచ్చాయని వివరించారు.అమ్మవారు కోరుకున్నట్లు బలి విషయంలో ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే, అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. పోతరాజుల గావు అనంతరం అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంతో బోనాల చివరి ఘట్టం ముగుస్తుంది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో విధించిన ట్రాఫిక్ ఆంక్షలు ఈ రోజు అర్ధరాత్రి వరకు కొనసాగనున్నాయి.

## బీజేపీలో ముసలం !

, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించింది. ఈ రాజీనామా బీజేపీలో అంతర్గత ఇబ్బందులను స్పష్టంగా సూచిస్తుంది. రాజాసింగ్ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా, లేదా ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఈ రాజీనామా బీసీ సీఎం హామీతో నేరుగా సంబంధం కలిగి ఉందా అనే దానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది.

**ఇతర పార్టీల విమర్శలు:** కె. లక్ష్మణ్, బీజేపీ ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను ఉదాహరించారు. ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ (ఆ సమయంలో బీజేపీ మిత్రపక్షం) వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారని గుర్తుచేశారు. తెలంగాణలో కూడా బీజేపీ గతంలో బీసీ నేతలైన చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్‌లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే, తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాత్రం బీసీలకు రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు అప్పగించకపోవడాన్ని బీజేపీ తప్పు పడుతోంది.ఈ విమర్శలకు సమాధానమిస్తూ, తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీలో అంతర్గత ఒత్తిళ్లకు అద్దం పడుతున్నాయి. గతంలో బీసీ నేతలైన ఈటల రాజేందర్, డీకే. అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి వారిని ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది.ఈ పరిణామాలన్నీ కలిపి బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు అసలు బీజేపీలో ఏం జరుగుతోంది అన్న చర్చకు దారితీశాయి. తెలంగాణ బీజేపీ భవిష్యత్ రాజకీయాలు ఏ మలుపు తీసుకుంటాయో వేచి చూడాలి.

## మరో భారీ బస్ టెర్మినల్

రహదారి 44కు పక్కనే ఆరాంఘర్‌లో 7.22 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. ఈ స్థలంలో ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ (ఐసీఎస్‌డబ్ల్యూ) భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ ముందుకు వచ్చింది. ఈ భూమిని ఆర్టీసీ బస్ టెర్మినల్‌కు కేటాయించాలని కోరుతూ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 జనవరి 25న రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయితే, ఆరు నెలలు దాటినా ఈ అంశం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ భూకేటాయింపు ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే నగరంలో ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుంది.

**ప్రస్తుత టెర్మినల్స్, కొత్త టెర్మినల్ ఆవశ్యకత** ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రెండు ప్రధాన భారీ బస్ టెర్మినల్స్ ఉన్నాయి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్): హైదరాబాద్‌లోని అతిపెద్ద, ముఖ్యమైన బస్ స్టేషన్లలో ఇది ఒకటి. రాష్ట్రంలోని వివిధ ప్రాం తాలకు, అలాగే పొరుగు రాష్ట్రాలకు వెళ్లే బస్సులకు ఇది ప్రధాన కేంద్రం. ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు.

**జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపంలోని ఈ స్టేషన్ ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు సేవలందిస్తుంది.కొత్త బస్ టెర్మినల్ అందుబాటులోకి వస్తే, దక్షిణ తెలంగాణ జిల్లాల నుండి వచ్చే బస్సులకు, అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల నుండి వచ్చే బస్సులకు నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. ఇది ప్రయాణికులకు కూడా ప్రయాణ సమయాన్ని గణనీయంగా ఆదా చేస్తుంది. ఆరాంఘర్ వద్ద టెర్మినల్ నిర్మాణం పూర్తయితే, హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది.

## రేషన్ కార్డు ఆత్మగౌరవ పతాకం

సన్నబియ్యం అందిస్తుంటే, రేషన్ దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారని, ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. "వ్యవసాయం దండగ కాదు, అది పండగ" అని ఘంటాపథంగా ప్రకటించిన సీఎం, గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని గుర్తు చేశారు. రూ.2 లక్షలు రుణాలు తీసుకున్న 25.55 లక్షల మంది రైతులకు ఆగస్టు 15న రూ.21 వేల కోట్లు జమ చేసి రుణవిముక్తి కలిగిస్తామని స్పష్టం చేశారు. ఈ హామీ రైతన్నల గుండెల్లో ధైర్యం నింపింది.గత ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, గోదావరి జలాలపై రేవంత్‌రెడ్డి ప్రసంగం ఉద్వేగభరితంగా సాగింది. "పదేళ్లు అవకాశం ఇచ్చినా దేవాదుల నుంచి తుంగతుర్తికి నీళ్లు తేలేనివారు, ఇప్పుడు సీఎం వస్తే అడ్డుకుంటామని అంటున్నారు" అంటూ బీఆర్ఎస్ నాయకులను ఎద్దేవా చేశారు. "గతంలో మూడు రోజులు అవకాశం ఇస్తే తుంగతుర్తికి జలాలు తెస్తామని అన్నారు. గ్లాసులో సోడా పోసినట్లు కాదు తుంగతుర్తికి జలాలు తేవడమంటే" అని తీవ్రంగా విమర్శించారు. దొరల పాలనను తూర్పార పడుతూ, "దొర ముందు చేతులు కట్టుకుని గ్లాసులో సోడా పోయడమే నీకు తెలుసు" అని వ్యక్తిగత విమర్శలకు దిగారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులు, పీఎస్ కూడా తెచ్చుకోలేని అసమర్థతను ఎత్తి చూపారు. తుంగతుర్తి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి శపథం చేశారు. నల్గొండ జిల్లాలోని తులసివనంలో మొలిచిన 'గంజాయి మొక్క' (బీఆర్ఎస్)ను వచ్చేసారి కూకటివేళ్లతో తొలగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు."పదేళ్లు అధికారంలో ఉంటే రూ.20 లక్షల కోట్లు కేసీఆర్ చేతికి వచ్చాయి" అంటూ రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. "రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. ప్రాజెక్టులు కట్టింది, కూలింది, మూడేళ్లలోనే పూర్తయ్యాయి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టుల గురించి నాగార్జునసాగర్ కట్టపై కూర్చుని చర్చకు సిద్ధమా, లేక మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వద్ద చర్చిద్దామా అని సవాలు విసిరారు. "కూలిన కాళేశ్వరం వద్ద మిమ్మల్ని ఉరితీసినా తప్పు లేదు. రూ.లక్ష కోట్లు మింగి తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్నారు" అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహాగ్నిని కురిపించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు రెండు చీరలు, వడ్డీ లేని రుణాల కింద రూ.21 వేల కోట్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. మహిళలకు 600 బస్సులు కొనిచ్చి వారిని యజమానులను చేస్తున్నామని, వెయ్యి మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసేలా విద్యుత్ శాఖతో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. స్వయం సహాయక సంఘాలకు జిల్లా కేంద్రాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాదిలోగా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, రెండున్నరేళ్లలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రసంగం ప్రజల్లో కొత్త ఆశలను, నూతన ఉత్తేజాన్ని నింపింది.

## ఘనంగా విద్వత్సభ వార్షికోత్సవం..

హైదరాబాద్ జూలై 14: తెలంగాణ విద్వత్సభ నవమ వార్షికోత్సవం బేగంపేటలోని జగద్గురు పుష్పగిరి మహాసంస్థానంలో ఆదివారం ఘనంగా జరిగింది. పుష్పగిరి మహాసంస్థాన పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 2026-27 పరాభవనామ సంవత్సరంలో నిర్వహించాల్సిన పండుగల తేదీలను ఖరారుచేశారు. కార్యక్రమానికి సంపత్‌కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి అధ్యక్షత వహించగా శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాస్త్రీయ జ్యోతిష్యంపై సాగి కమలాకరశర్మ, వర్ధమాన సిద్ధాంతులు-ఆచరించే నియమాలపై కృష్ణమాచార్య సిద్ధాంతి, వర్ధమాన జ్యోతిష్యులు-శాస్త్రసలహాలపై మహావాది సంధ్యాలక్ష్మి, పండుగల నిర్ణయం-శాస్త్ర ప్రమాణాలపై తూండ్ల కమలాకరశర్మ తదితరులు ప్రసంగించారు. పుష్పగిరి ఆస్థాన సిద్ధాంతి ఓరుగంటి మనోహరశర్మ పరిశీలకుడిగా, విద్వత్సభ ప్రధాన కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి సమన్వయకర్తగా వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, మాజీ రాష్ట్ర ప్రజాసంబంధాల అధికారి జ్వాలానరసింహారావు, యాదగిరిగుట్ట ప్రధానార్చకుడు లక్ష్మీనృసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివాకర్ రెడ్డి ని కలిసిన జైన్ అసోసియేషన్ సభ్యులు...

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :తుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి జైన్ అసోసియేషన్ సభ్యులు దినేష్ జైన్, సురేష్ జైన్, గ్యాంన్ చంద్ర జైన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. సేవభావం కలిగిన దివాకర్ రెడ్డి తుడా ఛైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. చతుర్మాసంలో తుడా ఛైర్మెన్ పవిత్ర జైన్ మందిరాన్ని సందర్శించాలని కోరారు.



# మృతదేహానికి నివాళులర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ పరిధిలోని వెంకట్రామపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ చౌదరి అన్న ఎ.జీవానంద చౌదరి మృతి బాధాకరం : ఎమ్మెల్యే పులివర్తి నాని.స్తానిక నాయకులతో కలిసి వారి స్వగ్రామానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి... కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ పరిధిలోని వెంకట్రామపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ చౌదరి ఎ.జీవానంద చౌదరి అనారోగ్య కారణాలతో మృతి చెందాడన్న విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కోసం పోరాటం...

ప్రజాప్రతినిధి//ర్యాల జనగామ:చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేర్యాల ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న లబ్ధిదారులు.తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఆయాయ్యని ఉదయాన్నే మంజూరు పత్రాలు తీసుకోవాలని గ్రామాల్లో గ్రామ కార్యదర్శి చెప్పారని ఇప్పుడు మాత్రం ఇవ్వడం లేదని ఆందోళన చేస్తున్న లబ్ధిదారులుప్రభుత్వ నిర్లక్ష్యంతో లబ్దిదారులకు పట్టాల పంపిణీ ఆలస్యం అవుతోంది అని ప్రభుత్వం పై మండిపడుతున్న లబ్ధిదారులు



# ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో గరిడేపల్లి ఎటస్ఐకి ఘనంగా సన్మానం

(గరిడేపల్లి జూలై 14 ప్రజా ప్రతినిధి న్యూస్) :సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ఎస్సై చలికంటి నరేష్ ని కలిసి సన్మానించి పరిచయ కార్యక్రమం చేసుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సై గారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాది గారి సుదీర్ఘ పోరాటం తర్వాత, ఎందరో మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని, సాధించిన వర్గీకరణ ఫలాలను పొందాలి అంటే చదువులలో, ఉద్యోగాలలో,రాజకీయాలలో, ఆర్థిక విషయాలలో పురోగతి సాధించాలని, మార్గద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఇట్టి విషయంలో ఎస్ ఐ గారి సలహాలు



సూచనలు తీసుకోవడం జరిగింది. వారికి కూడా మా వంతు ఎమ్మార్పీఎస్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని, లా అండర్ ఆర్డర్ విషయంలో ఎస్సై గారికి సహకరిస్తామని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ గారు నూతన కమిటీని సన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గరిడేపల్లి మండల అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్, ఎంఎస్పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గుండెపంగు అభిషేక్, ఉపాధ్యక్షులు చిలక సైదా బాబు, దూరే వినోద్, ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, సహాయ కార్యదర్శి అలంపల్లి శేఖర్, ఎమ్ఎస్ఎఫ్ కన్వీనర్ కొత్తపల్లి పవన్, అబ్బిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు రేవూరి సాయికిరణ్, ఉద్యమకారుల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి, విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతిటికలను నెరవేరుస్తున్న కాంగ్రెస్

మనప్రజాప్రతినిధి//చేర్యాలజనగామ: జనగామ నియోజకవర్గం మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విష్ణు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి



ప్రతాపరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కి అభినందనలు తెలిపారు. నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈరోజు ముగ్గు పోయడం జరిగిందని,పేద ప్రజల సొంతింటి కలని సాకారం చేస్తున్నామని మర్మాముల గ్రామ అధ్యక్షుడు అరటి విష్ణు అన్నారు.ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దని ఇల్లు రానివారికి రెండో విడతలో తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్దఊట్ల భూపతిరెడ్డి,మాజీ సర్పంచ్ వెల్లి గోపాల్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల భూపాల్ రెడ్డి, మరియు సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బత్తిని సిద్ధులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందరాజమల్లయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ కానుకుంట్ల రేణుక, మద్దూరు మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సుందరి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# చలో సూర్యాపేట

మనప్రజాప్రతినిధి(హుజూర్ నగర్) :సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటగా తన స్వంత జిల్లా అయిన సూర్యాపేట కు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కార్యకర్తలు, నాయకులు.ఈ సందర్భంగా పట్టణ



అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపురాజు రామచందర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటానికి నడుం కట్టి మొదటగా తన స్వంత జిల్లా మరియు తన స్వంత గ్రామం నుంచే శ్రీకారం చుడతా ఆ అని ప్రకటించి నేడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి మరియు కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇదే భారతీయ జనతా పార్టీ స్వభావం అని, పార్టీ లో నాయకులు ఏ స్థాయికి ఎదిగిన తన మూలాలను మరవరు అని ప్రకటించారు. ఈ సమావేశానికి పట్టణం నుంచి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి.ఉమామహేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లోజు నాగేంద్ర చారి, మేళ్ళచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, జనార్ధన్ రెడ్డి, మురళి, అరవింద్ సింగ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని బస్సులు అవస్థలు పడుతున్న విద్యార్థులు

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం :శ్రీకాళహస్తిలో ఎన్టీఆర్ పార్కు పక్కన బస్ స్టాప్ నందు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులు సాయంత్రం 5 నుంచి బస్సుల కోసం నిరీక్షణ వచ్చిన పల్లెలకు బస్సులు ఆపడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఆపవలసిందిగా విద్యార్థులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.



# విశేష అలంకారంలో విఘ్నేశ్వరుడు

గుంటూరు, చేబ్రోలు జూలై 14 (మన ప్రజాప్రతినిధి) : గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామం నాగేశ్వర స్వామి ఆలయంలో ఆషాడ మాస సంకటహర చతుర్థి అభిషేక అనంతరం విఘ్నేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



# ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం



మనప్రజాప్రతినిధి(హుజూర్ నగర్) :సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రజాభవన్ లో స్పందన నాట్యకళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ రికార్డ్ అవార్డ్ గ్రహీత కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్యకళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె వెంకటరామయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ తెలంగాణలో కలలు కళాకారులు ఐదు శతాబ్దాలుగా నాటకాలతో ప్రజలలో మార్పులు తీసుకొచ్చారని మనోవికాసానికి కలలు ఎంతో ప్రాధాన్యత ఇస్తాయని తెలియజేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో అనేక మంది కళాకారులు రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడం గర్వకారణం అని, పౌరాణిక జానపద చారిత్రక సాంఘిక నాటికలు నాటకాలు,ఏక పాత్రాభినలు, నృత్య రూపకాలు నుత్యాలు అనేక ప్రదేశాలలో ప్రదర్శించి అవార్డులు రివార్డులు పొంది పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతగా నిలిచిన సూర్యాపేట జిల్లా హుజూనగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు స్పందన నాట్య కళామండలి పుష్ప కిరీటం శాలువా మెడల్ షీల్డ్ సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల రామకృష్ణ ప్రసాద్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, ప్రముఖ కళాకారులు కంబాల శ్రీనివాస్, ధర్మూరి వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, ఇందిరాల శ్రీనివాస్, కళాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగేశ్వరి వీరగంగ దేవి బోనాల పండుగ



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో ఈరోజు శ్రీ వీర గంగాదేవి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సహిత నాగేశ్వరి అమ్మవారి ఆషాడ మాసపు బోనాల పండుగ ఈరోజు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు అందరి సహకారంతో నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ వీర గంగాదేవి అమ్మవారి బోనాల జాతర భక్తుల నడుమ గ్రామస్తుల నడుము నిర్వహించారు గ్రామంలో కొలువు దీరిన వీర గంగా దేవి అమ్మవారు భక్తుల పాలిట కల్పవల్లివై కోరిన కోరికలు తీరుస్తూ పాడి పంటలు పశు సంపద చల్లగా ఉండాలని గ్రామంలో ఉన్న నిరుద్యోగులందరికీ మంచి ఉద్యోగాలు రావాలని గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని శ్రీ వీర గంగా నాగేశ్వరి అమ్మవారి ఆశీర్వాదం గ్రామస్తులపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆలయం దగ్గర ప్రతి సోమవారం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కొలుపు చెప్పడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ మాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మి శంబిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# తాసిల్దార్ కి వినతిపత్రం ముసపాల్యం గిరిజనులు



ప్రజాప్రతినిధి //వెంకటగిరి మండలం :బూసపాళ్యం గిరిజనులకు స్మశానం దారి కబ్జా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి. వెంకటగిరి రూరల్ మండలం వల్లి వేడు పంచాయతీలోనీ బూసపళ్యం గిరిజనులు 14-07-2025 వ తేదీన వెంకటగిరి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సునీత వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ,07-07-2025 వ తేదీన బూసపాళ్యం గిరిజనులు స్మశాన దారి కబ్జా గురించి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి,తిరుపతి కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్లు అర్జీ ఇవ్వడమైనదని 11-07-2025 వ తేదీన వెంకటగిరి తహసీల్దార్ పరిశీలించాలని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది.స్పందిన వెంకటగిరి తహసీల్దార్ నరసింహరావ్ గిరిజనులు కాలానికి వెళ్ళి ఎస్.టీ.కాలని నుండి స్మశానం వరకు నడిచి పరిసీలించడమైనది.ఈ విషయమై 14-07-2025 వ తేదీన సీనియర్ అసిస్టెంట్ సునీత తహసీల్దార్ మాట్లాడి స్మశాన దారి కబ్జా నుండి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడమైనదీ.ఈ కార్యక్రమంలో గిరిజనులు కె.సిద్ధరామయ్య, పి.వెంకటేశ్వర్లు,పి.నాగేశ్వరీ, జి.సుబ్బమ్మ,ఆర్. ఓసూరమ్మ , టీ.ధనమ్మ తది తరులు పాల్గొన్నారు.

# మనసముద్రం గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం.....



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామం బూత్ నంబర్ 218 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి సంవత్సరం రోజుల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలను నాయకులతో కలిసి పంపిణీ చేసిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు సదా శంకర్ నాయుడు బూత్ కన్వీనర్ కె మోహన్ రెడ్డి పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వెంకటేష్ రెడ్డి నారాయణ శెట్టి సుబ్రహ్మణ్యం రెడ్డి తులసి రామ్ నాగరాజా యాదవ్ సుబ్రహ్మణ్యం సతీష్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేయాలి

-1500 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం వల్ల చివరి భూములకు నీరు అందదు

-రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా




నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి దినపత్రిక ) :సాగర్ ఎడమ కాలవ ఆయకట్టు రైతా గానికి నీటి విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తాసిల్దార్ కార్యాలయం ముందు నీటి విడుదలను డిమాండ్ చేస్తూ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం సాగరు నీటి మట్టం 550 అడుగులకు పైగా ఉన్నదని గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా జూలై నెలలోనే ఐదువందల యాభై అడుగులు నీరు చేరడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేస్తూ ఆయకట్టు పరిధిలో రైతాంగం వరి నారు మళ్ళు సిద్ధం చేసుకున్నారని అయితే గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో నారుమళ్లు ఎండిపోతున్నాయని వాటి రక్షణ కోసం నీటి విడుదల ఎంతో అవసరంగా భావించి ప్రభుత్వం తక్షణమే నీటి విడుదల చేయాలని కేవలం 1500 క్యూసెక్కులు కాకుండా ఎక్కువ పరిమాణంలో నీళ్లు విడుదల చేయాలన్నారు. చివరి భూములు కూడా నీరు అందాలంటే కనీసం 5000 తీసుకొని విడుదల చేయాలని ఈ సీజన్లో యూరియా కొరత ఉన్నట్లుగా రైతాంగం ఆందోళన చెందుతున్న విషయాన్ని వ్యవసాయ అధికారులు గమనించి యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని బ్లాక్ మార్కెట్కు తరలకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నదని అధిక రేట్లకు యూరియా విక్రయిస్తున్న డీలర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నల్ల మేకల వెంకన్న పంగా నరసింహారావు మాలోతు మంగత జక్కుల అంజయ్య మాతంగి రామకృష్ణ పులిగిల్ల మునెయ్య పాల్గొన్నారు

# స్వంత భవనం నిర్మిస్తాం



మనప్రజాప్రతినిధి//దుబ్బాక:హబ్షిపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు స్థలం కెటాయిస్తే స్వంత భవనాన్ని నిర్మిస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ధర్,గురుకుల విద్యాలయాల కార్యదర్శి సైదులు లు హమి ఇచ్చారు.సోమవారంనాడు డాక్టర్ అంబేద్కర్ సచివాలయం లో రాషయ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్,మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయాల సంస్థ కార్యదర్శి సైదులలతో సమావేశమై హబ్షిపూర్ యంజెబి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పై చర్చించారు.బి బిఅధికారులు సానుకూలంగాస్పందించారు.సమస్యలను దశల వారిగా పరిష్కారం చెస్తామని జిల్లా ప్రస్తుత స్టేడియాన్ని, స్థలాన్ని బిసి సంక్షేమ శాఖకు కేటాయి స్తే స్వంత భవనం నిర్మిస్తామని హమి ఇచ్చారు.ఈ సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం వజ్రెష్ యాదవ్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేసినారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్ నగర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్ అధ్యక్షతన మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి విద్యార్థి కౌన్సిలర్ గా నియమితులైన వై.రామమూర్తి విద్యార్థులకు మాదకద్రవ్యాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వలన ఎలాంటి దుష్పరిణామాలు కు లోన్ అవుతారో వీడియో క్లిప్పింగ్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఇట్టి




కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బ్రహ్మచారి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు,నరసింహ రాజు, నాగుల్ మీరా, శోభారాణి, ఉపేంద్ర, జ్యోతి, రవిబాబు, గ్రంధపాలకులు శ్రీకాంత్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన కమిషనర్ వెంకట్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర :మేడ్చల్ జిల్లా కీసర మండలం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఇచ్చిన సూచనల మేరకు,ఈ సందర్భంగా చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు కీసర అంబేద్కర్ నగర్ కాలని లో డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన, ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన గృహ




కంపోస్టింగ్ అవగాహన – గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం ప్రోత్సహించడం.సింగిల్–యూజ్ ప్లాస్టిక్ అవగాహన – సింగిల్–యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడంపై అవగాహన మైక్ తో ర్యాలి ప్రచారాలను నిర్వహించడం.కీసర చౌరస్తా వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించడంజరిగింది.రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను మరియు పొదలు తొలగింపు చేయడం జరిగింది.కీసర లో శివాజీ నగర్ కాలనీ మరియు ఇందిరమ్మ నగర్ కాలనీలో వాటర్ సమస్య ఎక్కువగా ఉందని అక్కడి కాలనీ ప్రజలు కమిషనర్ గారి కి తెలుపడం జరిగింది. కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి మూడు రోజుల్లో నీటి సమస్యల పరిష్కారం చేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఏబీసీ ప్రచారం జంతు జనన నియంత్రణ ఏబిసి కార్యక్రమంలో భాగంగా స్టెరిలైజేషన్ మరియు టీకా కార్యకలాపాలను నిర్వహించారు.వాణిజ్య లైసెన్స్ పరిశీలన రోజువారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సుల పరిశీలన జరిగింది భువన్ సర్వే ఆస్తుల సర్వే నిర్వహణ, భువన్ యాప్ ద్వారా నమోదు చేయుటను మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేషం తనిఖీ చేశారు.ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేషం , సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు,కార్యాలయ సిబ్బంది, ఏఎన్ఎం లు , కాలనీ ప్రజలు ,మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బోనాల పండుగ వేడుకలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్‌నగర్‌లో ప్రతి ఏటా ఘనంగా జరిగే బోనాల ఉత్సవాలు ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభం కానున్నాయి. నూతనంగా ఏర్పడిన ఉజ్జయిని మహంకాళి – నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు, జూలై 27వ తేదీకి వాయిదా పడ్డాయి. పండుగను మరింత అద్భుతంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా



నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ మార్పు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.బోనాల తేదీ మార్పునకు కారణాలు.బోనాల తేదీని మార్చడానికి కమిటీ సభ్యులు పలు కీలక కారణాలను వెల్లడించారు. ముఖ్యంగా, పూజారులు, పోతరాజులు, వాయిద్యకారులు వంటి కులవృత్తుల వారికి సరైన సమయానికి లభించకపోవడం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. గతంలో ఏర్పాట్లలో తలెత్తిన కొన్ని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఈసారి అటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా తేదీని మార్చినట్లు తెలిపారు. కులవృత్తుల వారికి తగినంత సమయం లభించడం ద్వారా పండుగకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతాయని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.కమిటీ నిర్ణయం ఈ ముఖ్యమైన నిర్ణయాన్ని ఉజ్జయిని మహంకాళి – నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ పెద్దలు మరియు సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్నారు. కమిటీ పెద్దలు కుత్తడి రవీందర్, పొన్నగంటి బాబు, కేకే చారి, బూడిద వెంకటేష్, వడ్డెర వెంకటేష్, మరియు 16 కాలనీల అధ్యక్షులు ఈ నిర్ణయానికి మద్దతు పలికారు. కుత్తడి రవీందర్ మాట్లాడుతూ, “ప్రజలందరి సహకారంతో ఈసారి బోనాలను మరింత అద్భుతంగా, వైభవంగా జరుపుకుంటాం” అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఉజ్జయిని మహాకాళి – నల్ల పోచమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు:కుత్తడి రవీందర్, పొన్నగంటి బాబు, కే కే. చారి, సికందర్, శేఖర్, మల్లారెడ్డి, కుమార్, ఆర్.సి. శ్రీకాంత్, జి. వెంకన్న, భాస్కర్ గౌడ్, ఈ. రాజు, సూర్ణ ఆంజనేయులు, రాగుల యాదగిరి, ఈ. వెంకటేష్, ఎల్లమ్మ, బి. మల్లేష్, కె. భాస్కర్, కె. రవీందర్ చారి, కిరణ్ చారి, నరేష్ చారి, నరేందర్, విజయలక్ష్మి, దివాకర్, సత్యనారాయణ, ఆంజనేయులు, బూడిద వెంకటేష్, ఎం. రవి, బద్రి, చికెన్ జనార్దన్ రెడ్డి, నక్క శ్రీనివాస్, నల్ల శ్రీపతి, రమేష్, ఉప్పలయ్య.బోనాలలో పాలుపంచుకుంటున్న కాలనీలు:భక్తాబాయి కాలనీ, ముత్తుస్వామి కాలనీ, కేపీఎన్ కాలనీ, లక్ష్మీ నరసింహ కాలనీ, రేణుకా నగర్, బీరప్ప గడ్డ, ఆదర్శ్ నగర్ కాలనీ దశ 2, ఆదర్శ్ నగర్ కాలనీ దశ 1, సుస్మితా నగర్ కాలనీ, అయ్యప్పన్ కాలనీ, వికలాంగుల కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, శివ నగర్, జయశంకర్ కాలనీ, నెహ్రూ నగర్, కొత్త వెంకటేశ్వర కాలనీ.ఈ మార్పుల ద్వారా బోనాల ఉత్సవాలు మరింత సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. జవహర్ నగర్ ప్రజలందరూ ఈ వేడుకలలో పాల్గొని, మహంకాళి అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# ప్రజావాణిలో వచ్చిన 96 అర్జీలను పరిశీలించిన కలెక్టర్ మాను చౌదరి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ :మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (96) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడులో ఇటుకలను పగులగొట్టిన ఆరచకులు

(పాలకీడు జూలై 14 ప్రజాప్రతినిధి న్యూస్ ) :సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ముందు ఉన్న జాతీయ జెండా ఆవిష్కరణ చేసే స్టాచ్ దిమ్మె చుట్టూ అందంగా ఉండేలా మట్టి ఇటుకలను పెర్చడం జరిగింది అని అట్టి జాతీయ జెండా ఆవిష్కరణ దిమ్మె చుట్టూ ఉన్న ఇటుకలను కొందరు ఆకతాయిలు ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో గొడమీదుగా స్కూల్లోకి ప్రవేశించి బీరు కోటర్స్ మొదలైన మద్యమం సేవించి తాగిన మైకంలో జాతీయ జెండా దిమ్మె చుట్టూ ఉన్న ఇటుకలను ధ్వంసం చేశారని వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు ముందు ముందు జరగకుండా ఉండేందుకు పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు



పాలకీడు మండలంలోని విద్యవంతులైన మేధావులు యువకులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థల యాజమాన్యం స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు అందరూ తగిన సహాయ సహకారాలు అందించాలని స్థానిక ఎంఈఓ ఇంజమూరి కాటయ్య కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం వజ్రేష్ యాదవ్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ లో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై,మాజీ ప్రజాప్రతినిధులతో పాటు,బీసీ సంఘాల నాయకులతో కలసి లోకసభ ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,సొసైటీ బ్యాంకు ఛైర్మెన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



